క్లుప్తంగా

నేటి నుంచి ప్రవేశాలు

భైంసాటౌన్: పట్టణంలోని మహాత్మా జ్యోతి బాపూలే(ఎంజేపీ) బీసీ బాలుర గురుకుల పాఠశాలలో ఇంటర్ ఫస్టియర్‌లో ప్రవేశాలకు అడ్మిషన్ల ప్రక్రియ ఈనెల 6 నుంచి ప్రారంభం కానున్నట్లు ప్రిన్సిపాల్ జీవన్‌కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. పదో తరగతి మార్కుల ఆధారంగా ప్రవేశాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికే ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నవారి రెండోదశ ఫలితాలు విడుదలయ్యాయని.. ఈ మేరకు వెబ్‌సైట్ సందర్శించాలన్నారు. ఎంపికైన విద్యార్థులు సంబంధిత ధ్రువపత్రాలతో ఈనెల 9 వరకు కళాశాలలో రిపోర్టు చేయాలని సూచించారు.

విద్యుత్ షాక్‌తో ఆవు మృతి

భైంసారూరల్: మండలంలోని మిర్జాపూర్ గ్రామంలో గురువారం విద్యుత్‌షాక్‌తో ఆవు మృతి చెందింది. స్థానికులు వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన నన్నేసాబ్ ఆవు శివారులోని పంట పొలంలో మేస్తూ వెళ్లి విద్యుత్ సరఫరా అవుతున్న ట్రాన్స్‌ఫార్మర్ తీగలకు తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. ఆవు విలువ రూ. 50వేలు ఉంటుందని.. ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు వేడుకున్నాడు.

సీవోఈకి ఎంపిక


అమూల్య


మైత్రి

బాసర: పదో తరగతిలో ఉత్తమ మార్కులు సాధించినందుకు మండలంలోని కిర్గుల్(బి) గ్రామ జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థినులు సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్(సీవోఈ)లో ఇంటర్ చదివేందుకు ఎంపికయ్యారు. కరెండే మైత్రి రంగారెడ్డి సీవోఈ.. గద్వాల్ గట్టు సీవో ఈ లో ఇంటర్ చదవనున్నారు. వీరు ఇంటర్‌తో పాటు ఎంసెట్, ఐఐటీ, నీట్ పరీక్షలకు శిక్షణ పొందుతారు. పాఠశాల హెచ్‌ఎం యం.నర్సారెడ్డి, ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు. మరో ముగ్గురు విద్యార్థులు గురుకుల కాలేజీల్లో సీట్లు పొందినట్లు హెచ్‌ఎం తెలిపారు.

నిత్యం యోగా చేయాలి

తానూరు: నిత్యం యోగా ఆసనాలు వేస్తే ఆరోగ్యంగా ఉంటారని యోగా గురువు పోతన్న అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సంబురాల్లో భాగంగా మండలంలోని కోలూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆశ కార్యకర్తలకు , స్త్రీశక్తి మహిళా సంఘాలకు, పంచాయతీ సిబ్బందికి యోగసనాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆయుర్వేద వైద్యుడు భాస్కర్, పంచాయతీ కార్యదర్శి తిరుపతిరెడ్డి, ఎఫ్ఏ పోతన్న, నర్సారెడ్డి, విఠల్ తదితరులు పాల్గొన్నారు.

11వ రోజుకు రిలే దీక్ష

భైంసాటౌన్: పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బుద్ధ, అంబేద్కర్ విగ్రహ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే దీక్ష గురువారం పదకొండో రోజుకు చేరింది. పలువురు మాట్లాడుతూ ముధోల్ మండలం రాళ్ల బోరిగాంలో బుద్ధ విగ్రహం పునఃప్రతిష్ఠించాలని డిమాండ్ చేశారు. గ్రామంలో బుద్ధ విహార్ కోసం రెండెకరాల స్థలం కేటాయించాలన్నారు. దళితులపై అక్రమ కేసులు ఎత్తివేసి దాడి చేసిన వారిపై హత్యాయత్నం సెక్షన్ చేర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు దేవిదాస్ హస్సే, సలహాదారులు గిరిధర్ జంగ్మే, ప్రసంజిత్ ఆగ్రే, కోశాధికారి రాజారాం, దాసరి తదితరులు ఉన్నారు.

సిబ్బందికి వైద్యపరీక్షలు

భైంసాటౌన్: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో అర్బన్ పీహెచ్‌సీ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య సిబ్బందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ కమలేశ్ సిబ్బందిని పరీక్షించి అవసరమైన వారికి మందులు అందజేశారు. మున్సి పల్ కమిషనర్ బి.రాజేశ్‌కుమార్ మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్యం కోసం వైద్య శిబిరం నిర్వహించినట్లు పేర్కొన్నారు. యూపీహెచ్‌సీ ఉద్యోగులు, సి బ్బంది ఉన్నారు.

అండగా ఉంటాం


పరామర్శిస్తున్న ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి

లక్ష్మణచాంద: మండలంలోని పార్‌పెల్లితండాకు చెందిన ఏఈవోగా పని చేసే శ్రీనివాస్ అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబాన్ని గురువారం నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. అండగా ఉంటామని భరోసానిచ్చారు. బీజేపీ మండలాధ్యక్షుడు చిన్నయ్య, అడ్వాల రమేశ్, ముత్యంరెడ్డి, చంద్రమోహన్‌రెడ్డి, రాజు, పోశెట్టి, ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

ఆలయంలో భక్తుల రద్దీ

కుంటాల: మండలంలోని కల్లూరు సాయిబాబా ఆలయంలో గురువారం భక్తుల సందడి నెలకొంది. ఆలయంలో ఉదయం గోపూజ, బాబాకు మంగళస్నానం, అర్చన, హారతి, తదితర పూజాది కార్యక్రమాలు చేపట్టారు. మధ్యాహ్న హారతిలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

• అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్


కడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో..


గడ్డెన్నవాగు ప్రాజెక్టు వద్ద పార్కులో మొక్క నాటుతున్న అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

భైంసాటౌన్: పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని.. మొక్కలు నాటి సంరక్షించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అన్నారు. మున్సిపాలిటీల్లో వందరోజుల ప్రణాళిక, ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం భైంసాలో మున్సిపల్ అధికారులు వన మహోత్సవం నిర్వహించారు. ఆయన హాజరై భైంసాలోని గడ్డెన్నవాగు ప్రాజెక్టు వద్ద పార్క్, పలు ప్రాంతాల్లో మొక్కలు నాటి నీరు పోశారు. మున్సిపల్ కమిషనర్ బి రాజేశ్‌కుమార్, డీఈఈ సంతోష్ జాదవ్, టీపీఓ అనురాధ, మెప్మా టీఎంసీ సావిత్రి, ఉద్యోగులు, సిబ్బంది ఉన్నారు.

లక్ష్మణచాంద: మండలంలోని పార్‌పెల్లిలో విద్యార్థులు తమ తల్లుల పేరిట మొక్కలు నాటారు. చామన్‌పెల్లిలో ఎంపీడీవో రాధ మొక్కలు నాటారు. ఎన్‌జీసీ ఇన్‌చార్జి గంగసురేశ్, ఎంపీవో అమీర్‌ఖాన్, హెచ్‌ఎం మోహన్, ఉపాధ్యాయులు ఉన్నారు.

తానూరు: మండలంలోని బోంద్రట్ గ్రామంలో ఎంపీడీవో నసీరొద్దీన్.. మొక్కలు నాటారు. ఈజీఎస్ ఏపీవో శివలింగయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

సారంగపూర్: ప్రధాని పిలుపు మేరకు ఏక్ పేడ్ మాకే నామ్‌పే (అమ్మ పేరుతో ఒక మొక్క) అనే నినాదంతో ప్రతి విద్యార్థి తన తల్లి పేరు మీద ఒక మొక్క నాటాలని జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని చించోలి(బి), సారంగాపూర్ గ్రామాల్లో పర్యటించి మొక్కలు నాటారు. డీఎంఅండ్ హెచ్ఓ రాజేందర్, వైద్యసిబ్బంది, ఎంపీడీఓ లక్ష్మీకాంత్‌రావు, ఎంపీఓ అజీజ్ ఖాన్ తదితరులు ఉన్నారు.


సారంగపూర్ డంపింగ్ యార్డు ఆవరణలో మొక్క నాటుతున్న డీపీవో శ్రీనివాస్

కడెం: కడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ప్రసాద్ కుమార్, అధ్యాపకులు మొక్కలు నాటారు. సరిత, శరణ్య, రజిత, నరేశ్, సిబ్బంది పోశెట్టి, నారాయణ ఉన్నారు.

సోన్: మండలంలోని కడ్తాల్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో డీఈవో రామారావు మొక్కలు నాటారు. ఎంఈఓ పరమేశ్వర్, జిల్లా సమన్వయకర్తలు ప్రవీణ్‌కుమార్, లింబాద్రి, హెచ్‌ఎం వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


చాక్‌పల్లిలో మొక్క నాటుతున్న తిరుపతిరెడ్డి

మామడ: మండలంలోని తుర్కం చెరువు, యెంగన్న చెరువు వద్ద బాసర సర్కిల్ సీసీఎఫ్ శర్వణన్ మొక్కలు నాటారు. డీఎఫ్ఓ నాగినిభాను, ఎఫ్ఆర్ఓ శ్రీనివాస్‌రావు, ఎఫ్ఎస్ఓ అన్నపూర్ణ ఉన్నారు.

నర్సాపూర్(జి): మండలంలోని చాక్‌పల్లి గ్రామంలో ఎంపీఓ తిరుపతిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి నరేశ్‌కుమార్ మొక్కలు నాటారు.

ఖానాపూర్: పట్టణంలోని మస్కాపూర్ అర్బన్ పార్క్ నుంచి జగన్నాథ్‌రావు చౌరస్తా వరకు ఎఫ్ఆర్వో కిరణ్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అంతకుముందు వాసవిక్లబ్, వనితా క్లబ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. మస్కాపూర్ హెచ్‌ఎం నరేందర్‌రావు తదితరులున్నారు.


ఖానాపూర్‌లో మొక్క నాటుతున్న క్లబ్ సభ్యులు


లక్ష్మణచాంద: పార్‌పెల్లిలో..


తానూరు: బోంద్రట్‌లో మొక్కలు నాటుతూ..


కుంటాల : మాట్లాడుతున్న వేణుగోపాల్

కుంటాల:మండలంలోని సూర్యాపూర్‌లో పర్యావరణంపై అవగాహన కల్పించారు. ఎఫ్ఆర్వో వేణుగోపాల్,డీఆర్‌వో రేష్మ, ఎఫ్ఎస్‌వో కీర్తి, ఎఫ్‌బీవోలు లెనిన్, మహేశ్వర్, కార్యదర్శి రాజు పాల్గొన్నారు.

వరకట్నం వేధింపుల కేసు

భైంసాటౌన్: పట్టణంలోని శాస్త్రినగర్‌కు చెందిన అన్సాజీ, అతని కుటుంబసభ్యులపై వరకట్నం వేధింపుల కేసు నమోదైనట్లు సీఐ జి.గోపినాథ్ తెలిపారు. మహారాష్ట్రలోని భోకర్‌కు చెందిన కల్యాణ్‌కర్ శిల్పకు భైంసాకు చెందిన అన్సాజీతో 12 ఏళ్ల కిందట వివాహమైంది. వివాహ సమయంలో ఒప్పందం మేరకు లాంఛనాలు పూర్తి చేశారు. కొద్దికాలంగా భర్త అన్సాజీతోపాటు అతని తల్లి, సోదరుడు, అక్క వేధిస్తుండటంతో బాధితురాలు పోలీసులను ఆశ్రయించింది. దీంతో వారు కౌన్సెలింగ్ కోసం యత్నించగా, అన్సాజీ సహకరించకపోవడంతో గురువారం నలుగురిపై కేసు నమోదు చేసినట్లు సీఐ వెల్లడించారు.

ప్రశాంతంగా దుకాణాల వేలం

భైంసాటౌన్: పట్టణంలోని ఏఎంసీకి చెందిన పలు దుకాణాల బహిరంగ వేలం ప్రక్రియ గురువారం ప్రశాంతంగా జరిగింది. ఏఎంసీ సమావేశ మందిరంలో ఉన్నత శ్రేణి కార్యదర్శి పూర్యానాయక్ ఆధ్వర్యంలో ఎనిమిది దుకాణాలకు వేలం ప్రక్రియ నిర్వహించగా.. దరఖాస్తుదారులు 104,106, 107,109,110 దుకాణాలకు అధిక మొత్తంలో వేలం పాడారు. అత్యధికంగా 106 దుకాణానికి నెల అద్దె రూ.21వేలు వేలంపాడగా, 107 దుకాణాన్ని రూ.20వేలకు దక్కించుకున్నారు. కుభీర్ చౌరస్తాలో ఉన్న 95,101,102 దుకాణాలకు ఒక్కరు కూడా వేలం పాడకపోవడం గమనార్హం. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ సిందే ఆనంద్‌రావు పటేల్, వైస్‌చైర్మన్ ఫారూక్ అహ్మద్, డైరెక్టర్లు పాల్గొన్నారు.

ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకోవాలి

ముధోల్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫార్మర్ రిజిస్ట్రీలో రైతులు తమ వివరాలు నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి రచన అన్నారు. గురువారం మండలకేంద్రంలో మాట్లాడారు. రైతులు పట్టాదారు పుస్తకంతోపాటు ఆధార్ లింక్ ఉన్న ఫోన్ నంబర్‌తో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని పేర్కొన్నారు. రైతులు ఏఈవోలను సంప్రదించాలని సూచించారు.

పేదల సొంతింటి కల నెరవేరుస్తాం

• ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్


దస్తురాబాద్: దేవునిగూడెంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే బొజ్జు

దస్తురాబాద్:పేదల సొంతింటి కల నెరవేరుస్తామని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికైన మండలంలోని దేవునిగూడెం గ్రామంలో గురువారం 102 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ చేశారు. అనంతరం దస్తురాబాద్ రైతువేదికలో మండలంలోని ఆయా గ్రామాలకు 206 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలోనూ కాంగ్రెస్ హయాంలోనే ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చామని గుర్తు చేశారు. ఇళ్లు రానివారు నిరాశ చెందవద్దని.. నియోజకవర్గానికి 20వేల ఇళ్లు మంజూరయ్యాయని.. మరిన్ని వచ్చేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఖానాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భూషణ్, తహసీల్దార్ విశ్వంబర్, ఎంపీడీవో రమేశ్, పీఏసీఎస్ చైర్‌పర్సన్ రాముడుగు శైలజ, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు దుర్గం మల్లేశ్, నాయకులు రమేశ్‌రావ్, వెంకన్న, నరేశ్‌రెడ్డి, శరత్ రెడ్డి, శ్రీనివాస్, శివయ్య, ఆనంద్, పుల్యానాయక్, నాగరాజు, గోపి, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఖానాపూర్: మండలంలోని తర్లపాడ్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను ఎమ్మెల్యే బొజ్జు ప్రారంభించారు. అనంతరం ఖానాపూర్ ఎంపీడీవో కార్యాలయంలో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ కాపీలను అందజేశారు. ఆ తర్వాత ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయానికి వెళ్లి జనుములు, జీలుగ పచ్చిరొట్ట ఎరువుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. రైతులకు ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆయా కార్యక్రమాల్లో చంద్రశేఖర్‌గౌడ్, భూషన్, సత్యనారాయణ రెడ్డి, చిన్న రాజన్న, సూదుల శంకర్, గాజుల గంగన్న, చిన్నం రవి, నిమ్యానాయక్ తదితరులు ఉన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

• డీఎంహెచ్‌వో రాజేందర్

సారంగపూర్: సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని డీఎంహెచ్‌వో రాజేందర్ సూచించారు. మండలంలోని చించోలి(బి) గ్రామంలో డీపీవో శ్రీనివాస్‌తో కలిసి డ్రెయినేజీలు, ఇళ్ల పరిసరాలను పరిశీలించారు. అనంతరం సిబ్బందితో సమావేశమై మాట్లాడారు. మురికినీటి గుంతలు, ఇళ్ల సమీపంలో అపరిశుభ్ర వాతావరణం ఉండకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని సూచించారు. వ్యాధుల వ్యాప్తిని అరికట్టడానికి కృషి చేయాలని పంచాయతీ, వైద్య సిబ్బందికి సూచించారు. వైద్య సిబ్బంది, ఎంపీవో అజీజ్‌ఖాన్, పంచాయతీ కార్యదర్శులున్నారు.

ఖానాపూర్: వ్యాధులు ప్రబలకుండా అధికారులు, సిబ్బంది ముందస్తు చర్యలు చేపట్టాలని మండల ప్రత్యేకాధికారి జీవరత్నం అన్నారు. గురువారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం సమావేశ మందిరంలో ఆయా శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్మూలనలో భాగంగా పంచాయతీ సిబ్బంది స్పెషల్ డ్రైవ్ విజయవంతం చేయాలన్నారు. ఎంపీడీవో సునీత, ఎంపీవో రత్నాకర్‌రావు తదితరులు ఉన్నారు.


సారంగపూర్ : చించోలి(బి) గ్రామంలో డ్రెయినేజీని పరిశీలిస్తున్న అధికారులు

'కూల్చిన వారిపై చర్యలు తీసుకోవాలి'


చెక్‌డ్యాం పరిశీలిస్తున్న విజయ్‌కుమార్

సోన్: మండలంలోని సాకెర గ్రామ సమీపంలో చెక్‌డ్యాంను కూల్చినవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని టీపీ జేఏసీ చైర్మన్ ఆరేపల్లి విజయ్‌కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం కూల్చిన డ్యాంను పరిశీలించి మాట్లాడారు. వేసవిలో నిర్మల్ పట్టణ ప్రజలకు నీటి కొరత తీర్చేందుకు సాకెర గ్రామ సమీపంలో చెక్ డ్యామ్ నిర్మించినట్లు పేర్కొన్నారు. ప్రజలకు మేలు చేసిన ఈ డ్యాంను అధికారులు కూల్చివేయడం నేరమన్నారు. ప్రజల అవసరాలు తీర్చే ప్రాజెక్టులు కూల్చిన వారిపై వాల్టా చట్టం ప్రకారం కేసులు నమోదు చేయాలన్నారు. అధికారుల ప్రమేయం ఉంటే క్రమశిక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో ఆయన వెంట మాస్ లైన్ నాయకులు కట్ల రాజన్న, రామలక్ష్మణ్, బక్కన్న, గంగన్న, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆవుల రక్షణ కోసమే గోశాల నిర్మాణం

• ముధోల్ ఎమ్మెల్యే రామారావుపటేల్


లోకేశ్వరం: గోశాల నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న రామారావు పటేల్

లోకేశ్వరం: ఆవుల రక్షణ కోసం మండలంలోని కన్కపూర్ శివారులో బ్రహ్మేశ్వరాలయం వద్ద గోశాల షెడ్డు నిర్మాణానికి శ్రీకారం చుడుతున్నట్లు ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావుపటేల్ అన్నారు. గురువారం మండలంలోని కన్కపూర్ గ్రామ శివారులో గోశాల నిర్మాణానికి భూమిపూజ, కిష్టాపూర్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గోశాల వద్ద స్వామిజీ ఉండేందుకు గది, భక్తులకు ఇబ్బంది కల్గకుండా మరుగుదొడ్లను ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే కిష్టాపూర్‌లో అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరించారు. ఈసందర్భంగా విగ్రహ దాత డాక్టర్ దేవేందర్‌రెడ్డిని ఎమ్మెల్యే అభినందించారు. కార్యక్రమంలో బ్రహ్మేశ్వరాలయ స్వామిజీ బాలనంద సరస్వతి స్వామిజీ, బీజేపీ మండల కన్వీనర్ బోడికె సాయన్న, అంసెబ్లీ జాయింట్ కన్వీనర్ సుమన్‌కుమార్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు భోజన్న, నాయకులు రమేశ్, చిన్నారావు, శ్రీధర్, శ్రీకాంత్‌గౌడ్, అనిల్ పటేల్, గంజాల గంగాధర్, సాహెందర్, ఆనంద్‌రావు, సునీల్, జయసాగర్‌రావు, విలాస్ ఉన్నారు.

ఆయిల్‌పాం మొక్కలు నాటిన ఎమ్మెల్యే..

బాసర: మండలంలోని టక్లి గ్రామంలో విష్ణు అనే రైతు చేనులో ఆయిల్‌పాం మొక్కలు (మెగా ఆయిల్ పాంటేషన్ డ్రైవ్) నాటే కార్యక్రమం నిర్వహించారు. దీనికి ఎమ్మెల్యే రామారావు పటేల్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రభుత్వం ఇస్తున్న రాయితీని సద్వినియోగం చేసుకొని ఆయిల్‌పాం మొక్కలు నాటేందుకు ముందుకు రావాలని రైతులను కోరారు. కార్యక్రమంలో జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమలశాఖ అధికారి బి.వి.రమణ, ప్రీ యూనిక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెని డీజీఎం మల్లేశ్వరరావు, జోనల్ మేనేజర్ రోహిత్, ఉద్యాన అధికారి జావిద్ పాషా, ఆయిల్‌పాం ఏరియా మేనేజర్ అడేపు శేఖర్, వ్యవసాయాధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

ఖానాపూర్: ప్రజా సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు పార్టీ శ్రేణులు కృషిచేయాలని టీపీసీసీ ఉమ్మడి జిల్లా పరిశీలకులు చంద్రశేఖర్‌గౌడ్, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు అన్నారు. గురువారం పట్టణంలోని తిమ్మాపూర్ మున్నూరుకాపు సంఘ భవనంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ సంస్థాగత ఎన్నికల సన్నాహాక సమావేశంలో మాట్లాడారు. పార్టీ కోసం కష్టపడే వారిని అధిష్ఠానం గుర్తిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు దయానంద్, నిమ్మల రమేశ్, భూమన్న, మజీద్, చిన్నం సత్యం, తదితరులు ఉన్నారు.

రసాయనాలు తగ్గించాలి


రైతులతో వ్యవసాయాధికారులు

బాసర: పురుగు మందులు, యూరియా వినియోగం తగ్గించుకొని నేలను కాపాడుకోవాలని ముధోల్ వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త నర్సయ్య అన్నారు. గురువారం మండలంలోని మైలాపూర్ గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమాన్ని ముధోల్ వ్యవసాయ పరిశోధన కేంద్రం అధికారులు నిర్వహించారు. ఈసందర్భంగా శాస్త్రవేత్తలు నరసయ్య, డాక్టర్ విజయ్‌కుమార్, డాక్టర్ కార్తీక్ మాట్లాడుతూ పంట మార్పిడితో కలిగే లాభాలను వివరించారు. మొక్కలు నాటడం వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. పశువైద్యాధికారి గోపాల్ మహాజన్ పశువులకు వచ్చే రోగాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. బాసర ఏఈఓ అజయ్ మాట్లాడుతూ విత్తనాలు కొనుగోలు చేసిన రసీదులను భద్రపరుచుకోవాలని రైతులకు సూచించారు. ప్రజాప్రతినిధులు, రైతులు, శాస్త్రవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

కేంద్ర పథకాలు సద్వినియోగం చేసుకోండి

కడెం:మండలకేంద్రంలోని రైతువేదికలో కేంద్ర ప్రభుత్వ పథకాలపై బ్యాంకింగ్ అధికారులు అవగాహన కల్పించారు. ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన, మత్స్యసంపద యోజన, కిసాన్ క్రెడిట్ కార్డు పథకాలను సద్వినియోగం చేసుకోవాలని లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రాంగోపాల్, మత్స్యశాఖ సహాయ డైరెక్టర్ రాజానర్సయ్య రీజనల్ మేనేజర్ నవీన్ అన్నారు. ఎస్ఎంబీ విలాస్, టీజీబీ మేనేజర్ నరేశ్, ఎస్‌బీఐ మేనేజర్ సంతోశ్ తదితరులున్నారు.

బాల్యవివాహాలపై కళాజాత

సోన్: కలెక్టర్, డీపీఆర్‌వో ఆదేశాల మేరకు మండలంలోని న్యూవెల్మల్ కూచన్‌పల్లి గ్రామాల్లో గురువారం కళాజాత నిర్వహించారు. నిర్మల్‌ను డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చేందుకు మత్తు పదార్థాలతో కలిగే అనర్థాలను కళాకారులు పాటల రూపంలో వివరించారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ, సీనియర్ సిటిజన్ యాక్ట్, బాలకార్మికులు, బాల్యవివాహాల నిర్మూలనపై ప్రజలకు అవగాహన కల్పించారు. సాంస్కృతిక సారథి కళాకారులు ఎలిశెట్టి సుదర్శన్, కదారి రఘునాథ్, తిరునగిరి సుధాకర్‌స్వామి, శనికారపు నాగరాజు, లక్ష్మణ్, మాధవి ఉన్నారు.

ప్రతిష్ఠాపనోత్సవాలు

ఖానాపూర్: మండలంలోని గోసంపల్లి గ్రామంలో శ్రీ జగదాంబదేవి, సంత్ సేవాలాల్ మహరాజ్ విగ్రహాల ప్రతిష్ఠాపన ఉత్సవాలను గురువారం నిర్వహించారు. ఈసందర్భంగా అగ్నిప్రతిష్ఠ, పూర్వక జలాభిషేకం, చండీ పారాయణం, చండీ హోమం, ధాన్య, తదితర పూజలు చేపట్టారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు రితీశ్ రాథోడ్ తదితరులు హాజరై పూజలు చేశారు. ఆలయ ఆవరణలో మొక్కలు నాటారు. గుగ్లావత్ కిషన్ తదితరులున్నారు.

భూసమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు


సారంగపూర్: స్వర్ణ గ్రామంలో రెవెన్యూ సదస్సు పరిశీలిస్తున్న ఆర్డీఓ రత్నకళ్యాణి

సారంగపూర్: ధరణి ద్వారా ఉత్పన్నమైన భూముల సమస్యలను పరిష్కరించేందుకే ప్రభుత్వం భూభారతి చట్టం తీసుకొచ్చిందని నిర్మల్ ఆర్డీఓ రత్నకళ్యాణి అన్నారు. గురువారం మండలంలోని స్వర్ణ గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సును పరిశీలించారు. డిప్యూటీ తహసీల్దార్ రవీందర్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తులు అందించేందుకు వచ్చిన రైతులతో మర్యాదగా మెలగాలని అధికారులను ఆదేశించారు. ఎంఆర్ఐ వెంకటనర్సయ్య ఉన్నారు.

తానూరు: రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ లింగంమూర్తి సూచించారు. గురువారం మండలంలోని ఎల్వి, దౌలతాబాద్ గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. క్షేత్రస్థాయిలో విచారణ జరిపి సమస్యలు పరిష్కరిస్తామని పేర్కొన్నారు. రెండు గ్రామాల్లో 58 దరఖాస్తులు అందినట్లు వెల్లడించారు. ఆర్ఐ మోహన్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

నర్సాపూర్(జి): భూభారతి చట్టం రైతులకు వరమని తహసీల్దార్ శ్రీకాంత్ పేర్కొన్నారు. మండలంలోని కుస్లీ, బూరుగుపల్లి(బి) గ్రా మాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. కుస్లీలో 2, బూరుగుపల్లి (బి)లో 5 దరఖాస్తులు స్వీకరించారు. జూనియర్ అసిస్టెంట్లు హేమలత, రాజలింగం పాల్గొన్నారు.

భైంసారూరల్: మండలంలోని మాటేగాం గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించగా డిప్యూటీ తహసీల్దార్ అశోక్ దరఖాస్తులు స్వీకరించారు. ఆయన వెంట రెవెన్యూ అధికారులు, రైతులు ఉన్నారు.

బాసర: మండలంలోని రత్నాపూర్ శివారులో రెవెన్యూ సదస్సు నిర్వహించి.. రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించినట్లు తహసీల్దార్ తసిల్దార్ పవన్ చంద్ర పేర్కొన్నారు.

ఖానాపూర్: మండలంలోని రాజూరా, మస్కాపూర్ గ్రామాల్లో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సుల్లో ప్రజల నుంచి 56 దరఖాస్తులు స్వీకరించామని తహసీల్దార్ సుజాత తెలిపారు. రాజూరాలో 43, మస్కాపూర్‌లో 13 దరఖాస్తులు వచ్చినట్లు పేర్కొన్నారు. సబిత, ఆర్ఐలు నాగేశ్, సత్యనారాయణ, సిబ్బంది తదితరులున్నారు.

దస్తురాబాద్: మండలకేంద్రంలోని రెవెన్యూ సదస్సులో 60కి పైగా దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ విశ్వంబర్ అన్నారు. డిప్యూటి తహసీల్దార్ యాదవరావ్, సీనియర్ అసిస్టెంట్ సంతోష్, ఆర్ఐలు రచన, ఆర్తి, సర్వేయర్ సంధ్య, సిబ్బంది సూరజ్, అజయ్, అభిలాశ్, మధు పాల్గొన్నారు.

2047 నాటికి పెద్ద ఆర్థిక శక్తిగా భారత్

నిర్మల్‌చైన్‌గేట్: 2047నాటికి ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక శక్తిగా భారత్ ఎదుగుతుందని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. గురువారం నిర్మల్‌లోని తన క్యాంపు కార్యాలయంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు రితీశ్ రాథోడ్ అధ్యక్షతన 11 ఏళ్ల స్వపరిపాలనపై జిల్లా కార్యశాల నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యేలు మహేశ్వర్ రెడ్డి, రామారావు పటేల్, రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షులు శిల్పా రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారత సైన్యం అనుకుంటే పాకిస్తాన్ ప్రపంచ పటంలో ఉండదన్నారు. కాంగ్రెస్ పార్టీని నమ్మే స్థితిలో ప్రజలు లేరని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు నల్లా ఇంద్రకరణ్ రెడ్డి, మేడిసమ్మె రాజు, పడిపెల్లి గంగాధర్, జిల్లా కన్వీనర్ ఒడిసెల అర్జున్, అసెంబ్లీ కన్వీనర్లు అంకం మహేందర్, సాయి నాథ్, రాష్ట్ర నాయకులు ఆకుల శ్రీనివాస్, జిల్లాలోని మండలాల అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.